


దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 190 బుధవారం 16-07-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..

## రైతులపై పెట్టుబడి పెట్టండి

**మోసగించేవారికి రుణాలిస్తే ఎలా?**

**వేల కోట్లు తీసుకుని దేశం వదిలి పారిపోతున్నారు**

**రైతులైతే తీసుకున్న రుణానికి ప్రతిపైసా చెల్లిస్తారు: తుమ్మల**



హైదరాబాద్/చిక్కడపల్లి, జూలై 15: "రైతులపై పెట్టుబడి పెట్టాలి. బ్యాంకులను మోసం చేసి వేలకోట్లు దండుకొని విదేశాలకు పారిపోయేవారిపై నమ్మకం పెట్టుకుంటే ఏం లాభం? రైతులు బ్యాంకుల నుంచి అప్పు తీసుకుంటే నయాపైసా బాకీ లేకుండా వడ్డీతో సహా చెల్లిస్తారు. సరైన సమయంలో రైతులకు రుణాలిచ్చి బ్యాంకర్లు అండగా నిలబడాలి" అని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. నాబార్డు 44వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ నాబార్డు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో తుమ్మల మా ట్లాడారు. వ్యవసాయేతర రుణాలు తీసుకున్న వారు ఎగ్గొట్టినవి ఎన్ని ఉన్నాయో, వ్యవసాయ రుణాలు తీసుకున్న వారు ఏ మేరకు ఎగ్గొట్టారో బేరీసు వేసుకో వాలని సూచించారు. రైతులు కూడా పెద్దమొత్తంలో రుణా లు తీసుకుని ఎగ్గొట్టొచ్చా అని వ్యాఖ్యానించారు. వాణిజ్య బ్యాంకులతో పోలిస్తే గ్రామీణ బ్యాంకులు రైతులకు చేదోడువాదోడుగా ఉంటున్నా యన్నారు. రైతులు, మహిళలను ప్రోత్సహించాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉన్నదని పేర్కొన్నారు. వ్యవసాయం, పశు పోషణ, సహకార సంఘాలు, ప్రకృతి వ్యవసాయం, రైతు ఉత్పత్తిదారుల సంఘాల అభివృద్ధిలో నాబార్డు కృషి అభినందనీయమని ఆయన కొనియాడారు.

# పెట్టుబడులతో తరలిరండి

## పారిశ్రామికవేత్తలకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు

- పారిశ్రామిక విధానాలను మరింత మెరుగుపరుస్తాం
- రాయితీలు, అనుమతుల్లో సానుకూల వాతావరణం
- ప్రభుత్వాలు మారినా కొనసాగేలా విధానాలు
- బల్క్ డ్రగ్, డేటా సెంటర్ల కేంద్రంగా హైదరాబాద్
- పొరుగు రాష్ట్రాలతో కాదు.. ప్రపంచంతోనే పోటీ
- జీనోమ్ వ్యాలీలో ఐకార్ బయోలాజిక్స్ పరిశ్రమ ఏర్పాటుకు ముఖ్యమంత్రి శంకుస్థాపన



**మేడ్చల్, జూలై 15 :** పారిశ్రామిక విధానాలను మరింత మెరుగుపర్చుకుంటూ తెలంగాణను పెట్టుబడులకు నిలయంగా మార్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పారిశ్రామిక రంగంలో పెట్టుబడులు పెట్టే వారికి అవసరమైన ప్రోత్సాహకాలను అందిస్తామని, పెట్టుబడులతో ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను కోరారు. మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా తుర్కపల్లి జీనోమ్ వ్యాలీలో ఐకార్ బయోలాజిక్స్ పరిశ్రమ నూతన యూనిట్‌కు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి మంత్రులు శ్రీధర్‌బాబు, వివేక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రానికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తీసుకు వచ్చేందుకు కృషి చేస్తున్న పారిశ్రామికవేత్తలను రాష్ట్ర ప్రభుత ్వం తరఫున అభినందిస్తున్నామన్నారు. "ప్రపంచ బల్క్ డ్రగ్ రాజధానిగా హైదరాబాద్ రూపుదిద్దుకుంది. దేశంలో 33 శాతం టీకాలను కేవలం జీనోమ్ వ్యాలీ నుంచే ఉత్పత్తి చేస్తున్నారు. బల్క్ డ్రగ్స్‌లో 40 శాతం ఇక్కడే ఉత్పత్తి చేస్తున్నారు. కొవిడ్ సమయంలో దాదాపు వంద దేశాలకు వ్యాక్సిన్ అందించిన ఘనత జీనోమ్ వ్యాలీకి దక్కింది. జీవ శాస్త్రాల అభివృద్ధికి అవసరమైన ఎకో సిస్టమ్ హైదరాబాద్‌లో ఉంది. పారిశ్రామిక రంగం అభివృద్ధికి అవసరమైన రాయితీలు, ప్రోత్సాహకాలు, మౌలిక సదుపాయాలు, అనుమతుల జారీ తదితర విషయాల్లో సానుకూల వాతావరణం కల్పిస్తాం. తెలంగాణను మరింత అభివృద్ధి చేసేందుకు పారిశ్రామికవేత్తలు సహకరించాలి" అని వ్యాఖ్యానించారు. ప్రభుత్వాలు మారినా పారిశ్రామిక విధానాలను ముందుకు తీసుకువెళ్లే విధంగానే నిర్ణయాలు ఉంటాయని, పారిశ్రామిక పాలసీలు, ఇన్సెంటివ్‌లు, అనుమతులు ఇచ్చే విషయంలో విధానపరమైన నిర్ణయాలను మెరుగుపర్చుకుంటూ ముందుకువెళ్తున్నామని తెలిపారు. ఇంకా మెరుగైన నిర్ణయాలు తీసుకుని దేశంలో పెట్టుబడిదారులను రాష్ట్రానికి ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు.

**డేటా సెంటర్స్‌కు అడ్డాగా హైదరాబాద్**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడాదిన్నరలోనే దాదాపు రూ.3.28 లక్షల కోట్ల పెట్టుబడులను తెలంగాణకు ఆహ్వానించామని, ప్రస్తుతం డేటా సెంటర్లకు హైదరాబాద్ నిలయంగా మారిందని, బయో ఫార్మసీ, ఇతర పరిశ్రమలను ఆకర్షించడంలో ముందుందని తెలిపారు. తెలంగాణకు మహారాష్ట్ర, కర్ణాటక, ఏపీ పోటీ కాదని, ప్రపంచ దేశాలతోనే పోటీ పడాలని చెప్పారు. ప్రపంచంలో ఉన్న అధునాతనమైన విధానాలను, పరిశ్రమలను రాష్ట్రానికి ఆహ్వానించాలన్నారు. దేశ ఎకానమీలో రాష్ట్ర వాటా 10 శాతం ఉండేలా కార్యాచరణ చేపడుతున్నామన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, ఐకార్ మేనేజింగ్ డైరెక్టర్ సూదిన ఆనంద్ రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డికి స్వాగతం పలికారు.

## బాధ్యత రేవంత్‌రెడ్డిదే



హైదరాబాద్, జూలై 15:
రాష్ట్రంలోని గురుకులాల్లో విద్యార్థుల మరణాలు, ఫుడ్ పాయిజనింగ్ ఘటనలకు సీఎం రేవంత్‌రెడ్డి పూర్తి బాధ్యత వహించాలని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఏడాదిలో కలుషిత ఆహారంతో వేలమంది విద్యార్థులు అనారోగ్యానికి గురయ్యారని, 100 మందికి పైగా మరణించడానికి ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యమే కారణమని ఎక్స్ వేదికగా ఆరోపించారు. ఇన్ని విషాద ఘటనలు జరుగుతున్నా విద్యా శాఖ బాధ్యతలు చూస్తున్న రేవంత్‌రెడ్డి కనీసం సమీక్షించకపోవడం నియంతృత్వ, అమానవీయ పాలన కు నిదర్శనమని విమర్శించారు. "రేవంత్ కనీసం ఒక తండ్రిగా ఆలోచించాలి. ప్రభుత్వమే విషంపెడితే ఆ చిన్నారులు ఎవరికి చెప్పుకోవాలి? తన పిల్లలకు అలాంటి విషాహారం పెడితే రేవంత్‌రెడ్డి ఊరుకుం టారా?ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో ఆయన పిల్లలుంటే చూసీచూడనట్లు ఉంటారా?" అని కేటీఆర్ ప్రశ్నించారు. గురుకులాల్లో దారుణాలపై బీఆర్‌ఎస్ పోరాటం చేస్తుందని తెలిపారు.

## సీపీఐ నేత దారుణ హత్య

**సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చందు నాయక్‌పై కాల్పులు**

**చాదర్‌ఘాట్, జూలై 15:** సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చందు నాయక్ (50) దారుణహత్యకు గురయ్యారు. స్థానికులు, పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. మంగళవారం ఉదయం మలక్‌పేట పరిధిలోని శాలివాహన నగర్ పార్కు వద్ద చందు నాయక్ వాకింగ్ చేస్తుండగా కారులో నలుగురు దుండగులు అక్కడికొచ్చారు. చందు నాయక్‌ను వెంబడించి ఆయన కళ్లలో కారంకొట్టి.. తుపాకీతో ఐదు రౌండ్లు కాల్పులు జరిపారు. మూడు బుల్లెట్లు ఆయన శరీరంలోకి దూసుకెళ్లాయి. ఈ ఘటనలో తీవ్ర గాయాలతో ఆయన అక్కడికక్కడే మృతిచెందారు. వచ్చిన కారులోనే దుండగులు అక్కడి నుంచి పరారయ్యారు. మలక్‌పేట సీఐ నరేశ్ తన సిబ్బందితో ఘటనాస్థలికి వచ్చి పరిశీలించారు.

## సురక్షితంగా భూమికి శుక్లా

**18 రోజుల యాక్సియం-4 మిషన్ విజయవంతం**

**షెడ్యూల్ ప్రకారం పసిఫిక్ మహాసముద్రంలో దిగిన డ్రాగన్ క్యాప్సూల్.. నలుగురు వ్యోమగాములూ క్షేమం**

**మరో 7 రోజులు వారంతా పునరావాస కేంద్రంలోనే!**



**న్యూఢిల్లీ, జూలై 15:** భారత కీర్తిపతాకను అంతరిక్షంలో సగర్వంగా ఎగురవేసిన వాయుసేన కెప్టెన్, వ్యోమగామి శుభాన్షు శుక్లా.. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) నుంచి క్షేమంగా భూమికి తిరిగొచ్చారు! యాక్సియం–4 మిషన్‌లో భాగంగా మరో ముగ్గురు వ్యోమగాములు పెగ్గీ విట్సన్ (అమెరికా), స్లావోష్ ఉజ్‌నైన్‌స్కీ (పోలండ్), టిబోర్‌కాపు (హంగరీ)తో కలిసి జూన్ 26న ఐఎస్ఎస్‌కు చేరుకున్న శుక్లా.. 18 రోజులపాటు అక్కడ పలు ప్రయోగాలు నిర్వహించిన సంగతి తెలిసిందే. నిర్ణీత షెడ్యూలు ప్రకారం.. ఆ నలుగురితో కూడిన డ్రాగన్ క్యాప్సూల్ (దాని పేరు గ్రేస్) భారత కాలమానం ప్రకారం సోమవారం (జూలై 14న) సాయంత్రం 4.45 గంటలకు ఐఎస్ఎస్ నుంచి విడివడింది. ఆ తర్వాత కొద్ది సేపటికే.. ఐఎస్ఎస్ చుట్టూ ఉండే 200 మీటర్ల 'కీప్ అవుట్ స్పియర్'ను.. 4 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉండే అప్రోచ్ ఎలిప్సాయిడ్‌ను దాటేసి.. గంటకు 28 వేల కిలోమీటర్ల వేగంతో భూమి బాట పట్టింది. దాదాపు 22.5 గంటల ప్రయాణం తర్వాత.. భారత కాలమానం ప్రకారం మంగళవారం మధ్యాహ్నం 3.01 గంటలకు (అమెరికా సమయం ప్రకారం తెల్లవారుజామున 2.31 గంటలకు) కాలిఫోర్నియాలోని శాన్‌డియాగో తీరానికి సమీపాన పసిఫిక్ మహాసముద్రంలో దిగింది. 3.07 గంటలకు.. తాము బయటకు రావడానికి సిద్ధంగా ఉన్నామని మిషన్ కమాండర్ పెగ్గీ విట్సన్ క్యాప్సూల్ నుంచే రేడియో సందేశం పంపారు.

# పరిశ్రమలకు త్వరలో హరిత ఇంధనం

**- సింగిల్ టైమ్ సెటిల్‌మెంట్‌గా విద్యుత్ బిల్లుల పరిష్కారం**

**- ఎఫ్‌టీసీసీఐ నూతన కార్యాలయ ప్రారంభోత్సవంలో భట్టి**

హైదరాబాద్, గన్‌పార్క్, జూలై 15 : రాష్ట్రంలోని పరిశ్రమలకు త్వరలో హరిత ఇంధనాన్ని సరఫరా చేయాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఆయన నగరంలోని 'ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(ఎఫ్‌టీసీసీఐ)' నూతన కార్యాలయాన్ని మంగళవారం ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. ఫోర్త్ సిటీగా పరిగణిస్తోన్న ఫ్యూచర్ సిటీ రాష్ట్రానికి ఒక గేమ్ చేంజర్ కాబోతుందని పేర్కొన్నారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు, రీజినల్ రింగ్ రోడ్డు పనులు పూర్తయితే హైదరాబాద్ అభివృద్ధి ఎవరి ఊహకు అందదని అన్నారు. రీజినల్ రింగ్ రోడ్డుకు, ఔటర్ రింగ్ రోడ్డుకు మధ్య ఐటీ, ఫార్మా, హౌజింగ్ వంటి క్లస్టర్ల ఏర్పాటుకు ప్రణాళికలు రచిస్తున్నామని, వాటిని అభ్యుదయ పారిశ్రామికవేత్తలకు కేటాయించే ఆలోచనలో ఉన్నామని తెలిపారు. తమది ప్రజల ప్రభుత్వమని, పారిశ్రామికవేత్తల కోసం ద్వారాలు తెరిచే ఉంటాయని చెప్పారు. పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు చిన్న సమస్య వచ్చినా స్పందించేందుకు సీఎం రేవంత్‌రెడ్డితో పాటు యావత్తు మంత్రిమండలి సిద్ధంగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పారిశ్రామికవేత్తలు కోరినట్లు పెండింగ్‌లో ఉన్న విద్యుత్తు బిల్లులను సింగిల్ టైమ్ సెటిల్‌మెంట్ కింద పరిష్కరించే ఆలోచన చేస్తామన్నారు.



## బీసీలను మోసగించాలని చూస్తే ఉద్యమిస్తాం

**స్థానికంలో 42% రిజర్వేషన్లు అమలు చేయకపోతే భూకంపమే**

**బీసీ ప్రజాప్రతినిధుల ఫోరం మహాధర్నాలో నాయకులు**

**కవాడిగూడ, జూలై 15 :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసిన తరువాతే తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని, లేదంటే రాష్ట్రంలో భూకంపం సృష్టిస్తామని పలువురు నాయకులు హెచ్చరించారు. అమలు కాని హామీలు, ఆర్డినెన్స్‌ల పేరుతో ప్రజలను మోసం చేయాలని చూస్తే తెలంగాణ ఉద్యమం తరహాలో బీసీ ఉద్యమం చేపడతామని తెలిపారు. మంగళవారం ఇందిరా పార్కు ధర్నా చౌక్‌లో బీసీ ప్రజాప్రతినిధుల ఫోరం ఆధ్వర్యంలో బీసీల మహాధర్నా నిర్వహించారు. జస్టిస్ ఈశ్వరయ్య మాట్లాడుతూ తమిళనాడు తరహాలో మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించి అమలు కావాలంటే ఈ అంశాన్ని రాజ్యాంగం 9వ షెడ్యూల్ లో చేర్చేలా పార్లమెంటు ద్వారా చట్టం రూపొందించేందుకు కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచాలని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుంటే తెలంగాణలో భూకంపం సృష్టిస్తామని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. జీవోలతో రిజర్వేషన్లు అమలు అవుతాయంటే ఇన్నాళ్లు ఎందుకివ్వ లేదని మాజీ మంత్రి శ్రీనివాసగౌడ్ ప్రశ్నించారు.

## బీసీ జాబితా నుంచి ముస్లింలను తొలగించాలి

**వారికి 10% రిజర్వేషన్ అమలు చేయొద్దు: సంజయ్**



సిరిసిల్ల జూలై 15:
"బీసీ రిజర్వేషన్ల అమలు అంశం వెనక పెద్ద కుట్ర దాగి ఉంది. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించి.. అందులో ముస్లింలకు 10% రిజర్వేషన్లు అమలు చేయాలనుకోవడం దుర్మార్గం. బీసీ జాబితా నుంచి ముస్లింలను తొలగించాలి. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తాం" అని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హెచ్చరించారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మోదీ గిఫ్ట్ పేరుతో 10వ తరగతి విద్యార్థులకు ఆయన సైకిళ్లను పంపిణీ చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో 51% ఉన్న బీసీలకు 32% మాత్రమే రిజర్వేషన్లు అమలు చేస్తామంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం 12% ఉన్న ముస్లింలకు మాత్రం 10% రిజర్వేషన్లు అమలు చేసేందుకు సిద్ధమవడం దుర్మార్గమని మండిపడ్డారు. రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వాస్తవాలను కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తోందని, అవాస్తవాలను మీడియా ద్వారా ప్రజలకు చేరవేస్తోందన్నారు. కొన్ని బీసీ సంఘాలు ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ బీసీలకు అన్యాయం చేస్తున్నాయని ఆరోపించారు.

## కాంగ్రెస్‌వి రిజర్వేషన్ రాజకీయాలు

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు**

హైదరాబాద్/ఘట్‌కేసర్ రూరల్/కోదాడ, జూలై 15
కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ పేరుతో ప్రజల చెవిలో పువ్వు పెట్టే ప్రయత్నం చేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అన్నారు. ఓటు బ్యాంకు కోసమే కాంగ్రెస్ రిజర్వేషన్ నాటకమాడుతోందని విమర్శి ంచారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు అందులో 10 శాతం మతపరమైన రిజర్వేషన్లను కలపాలని చూస్తోందని.. ఇది బీసీలకు వ్యతిరేక చర్య అని స్పష్టం చేశారు. విద్య, ఉద్యోగాల్లో మతపరమైన 4 శాతం రిజర్వేషన్లను బీజేపీ గతంలోనే వ్యతిరేకించిందని గుర్తుచేశారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మునిసిపాలిటీ పరిధిలోని అవుశాపూర్‌లో స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత కోసం మంగళవారం నిర్వహించిన పార్టీ రాష్ట్ర పదాధికారుల సమావే శంలో రాంచందర్‌రావు మా ట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం మాదిరిగానే, కాంగ్రెస్ సర్కారు కూడా అవినీతి, ప్రజావ్యతిరేక పాలనను కొనసాగి స్తోందని ఆరోపించారు. గత ప్రభుత్వాలు పంచాయతీ వ్యవస్థ లను నిర్వీర్యం చేశాయని మండిపడ్డారు. పార్టీ శ్రేణులు స్థానిక సంస్థల ఎన్నికల కు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలు కదలా లంటే నాయకులు కలిసికట్టుగా ముందు కెళ్లాలన్నారు. బీజేపీ ప్రభుత్వం రావా లన్న ఆకాంక్ష ప్రజల్లో ఉందని, ఇప్పుడు కూడా పార్టీ సిద్ధం కాకపోతే పొరపాటు నాయకులదేనన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై ఈ నెల 18 నుంచి 20 వరకు జిల్లా స్థాయి, 21 నుంచి 23 వరకు మండల స్థాయి వర్క్‌షాప్‌లు. 25, 26 తేదీల్లో పోలింగ్ బూత్ బైఠక్‌లు నిర్వహిం చాలని పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జ్ సునీల్ బన్సల్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మాల పర్యవేక్షణకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశారు. గెలుపే లక్ష్యంగా అందరూ పనిచేయాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. అత్యధిక జిల్లా పరిషత్‌లు కైవసం చేసుకునే ఒదుకు పార్టీ నేతలంతా ఐక్యంగా పనిచేయాలని కోరారు. సమష్టిగా పని చేసి స్థానిక ఎన్నికల్లో సత్తాచాటుదామని పార్టీ నేతలకు ఎంపీ డీకే అరుణ పిలుపునిచ్చారు.

# పాలకుర్తిలో విద్యుత్ సమీక్ష సమావేశం

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొలి సమయం పాలకుర్తి జులై 15**
పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈరోజు విద్యుత్ శాఖ ఉన్నతాధి కారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి అధ్యక్షత వహించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, గ్రామీణ ప్రాంతాల్లో తరచూ ఏర్పడుతున్న లో-వోల్టేజ్ సమస్యలను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా సాగునీటి కోసం రైతులకు అవసరమైన సమయాల్లో విద్యుత్ అందుబాటులో ఉండేలా షెడ్యూల్ పాటించాలన్నారు. .విడియుత్ లైన్‌లు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఓవర్ లోడెడ్ ఫీడర్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అవసరమైన చోట కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రతీ గ్రామానికి నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా ప్రభుత్వంతో కలిసి తాను కృషి చేస్తానని భరోసా ఇచ్చారు..అలాగే, ప్రజల నుండి వస్తున్న ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించేలా కింది స్థాయి అధికారుల పనితీరుపైనా సమీక్షించారు. ప్రజలతో సానుకూలంగా వ్యవహరించాలని, ప్రతి ఫిర్యాదుకూ త్వరితగతిన స్పందించాలని సూచించారు..ఈ సమావేశంలో డీఈ, ఏడీ, ఏఈ, స్థాయి అధికారులు, విద్యుత్ విభాగ సంబంధిత సిబ్బంది, పాల్గొన్నారు..

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొలి సమయం రాయపర్తి జులై 15**
రాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో రాయపర్తి పట్టణానికి చెందిన 62 మంది అర్హులైన లబ్ధిదారులకు అధికారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందించిన పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశశ్విని రెడ్డి ఏండ్లనాటి సొంతింటి కల నెరవేరు తున్న శుభ సందర్భంగా పట్టాలు అందుకున్న లబ్ధిదారులందరూ హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అందరికీ మేలు జరుగుతుందని అన్నారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లా డుతూ. అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తు న్నామని తెలిపారు, ఇప్పటివరకు నియోజకవర్గంలో 3200 ఇందులో మంజూరు చేసామని, రానున్నారు రోజులలో అర్హులైన పేదవారందరికీ ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు అందిస్తామని అన్నారు,అభివృద్ధి సంక్షేమ పథకాలను నియోజకవర్గ ప్రజలందరికీ అందించడానికి కృషి చేస్తానాన్ని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న పథకాలు దేశానికే ఆదర్శనీయమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ప్రయాణిస్తుంది అని తెలిపారు,ఇప్పటికే ప్రభుత్వం అమలు చేసిన మహాలక్ష్మి, గృహజ్యోతి,ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంట్ పథకాలకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని తెలిపారు,గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమని, ప్రజలందరూ ఆ పార్టీని నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు,స్థానిక ఎన్నికల్లోను కాంగ్రెస్ అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం




చేశారు,పార్టీ కార్యకర్తలందరూ సమన్వయంతో స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు..ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వెంట..బ్లాక్ మరియు మండల అధ్యక్షులు, అధికారులు, లబ్ధిదారులు, పట్టణ నాయకులు, స్థానిక ప్రజలు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన మనందరి పైన ఉంది

## ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలి



**తొలి సమయం తొర్రూరు జూలై 15**
వన మహోత్సవం 2025 కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి రాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణంలో వనమహోత్సవం 2025 కార్యక్ర మంలో భాగంగా అధికారులతో కలిసి మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చిన పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని,ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది అని తెలిపారు, ఇండ్లలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని,సహజ ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు,ప్రతి ఒక్కరూ విధిగా ఇండ్లలో మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వెంట... అధికారులు బ్లాక్ మరియు మండల అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి నేరస్తులకు

# శిక్ష పడే విధంగా అధికారులందరూ కృషి చేయాలి

**డయల్ 100 నకు ఫోన్ రాగానే త్వరితగతిన స్పందించి బాధితులకు అండగా నిలబడాలి**

**నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**

**తొలి సమయం భద్రాది కొత్తగూడెం జులై 15**
జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరిం చాలని సూచించారు.నిర్లక్ష్యంగా వ్యవహరి ంచిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.గంజాయి వంటి మత్తు పదార్ధాలు,మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో మరియు వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు.ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి,భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు .పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన




చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం జోనల్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్లో పతకాలు పొందిన పోలీసు అధికారులు మరియు సిబ్బందిని అభినందించారు.వర్టికల్స్ వారీగా ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ ,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను,డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి మరియు జిల్లాలోని సిఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీల సింహాగర్జన -హైదరాబాద్

**BC లను మోసం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవుతోంది**

**బీసీలకు '42 శాతం' రిజర్వేషన్లకు మద్దతుగా**




**తొలి సమయం తొర్రూరు జూలై 15**
తొర్రూర్ మండల బీసీపీఎఫ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరా పార్క్ లో నిర్వహిస్తున్న సింహగర్జనకు మండల మరియు తొర్రూరు పట్టణ పార్టీబీసీపీఎఫ్ నాయకులుఇందిరా పార్క్ వద్ద నిర్వహిస్తున్న మహాధర్నా కార్యక్రమం లో పాల్గొన్న..తొర్రూర్ మండల మరియు పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శిలు నలమాస ప్రమోద్ గౌడ్ ,కుర్ర శ్రీనివాస్ గౌడ్, ఫ్యాక్స్ డైరెక్టర్ కల్వకోలను జనార్దన్ రాజు, తొర్రూర్ బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు యర్రం రాజు యాదవ్, సీనియర్ నాయకులు భూసాని ఉప్పలయ్య యాదవ్, దొనికెన కుమారస్వామి, నిమ్మల శేఖర్ గౌడ్,బోలగాని వెంకన్న గౌడ్, పల్లె యాకన్న గౌడ్, గుంజి రవి, సముద్రాల శీను, కోట వెంకటేశ్వర్లు, గజ్జల వెంకన్న, కుర్ర నరేష్,నలమాస సంపత్ గౌడ్, ప్రభాకర్, సాయికుమార్, నాగరాజు, రెడ్డబోయిన నరేష్, చిర్ర రాజు, చింతల రాజు, నగర బోయిన భద్రయ్య, సతీష్, శివమణి, దీకొండ కృష్ణ , నజీర్ , తదితరులు పాల్గొన్నారు


# రక్తదానం చేయండి జీవితాలను కాపాడండి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జులై 15**
యువత రక్తదానం ను ఆదర్శంగా తీసుకొని రక్తదానం చేసి జీవితాలను కాపాడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు నేతృత్వంలో జిల్లా రవాణా శాఖ, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఇండియన్ యూత్ సెక్యూర్డ్ ఆర్గనైజేషన్ సౌజన్యంతో కొత్తగూడెం పట్టణంలోని రైల్వే స్టేషన్ ఆవరణంలో రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ కార్యక్రమంలో భాగంగా ఉచిత రక్త పరీక్ష శిబిరాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉచిత రక్త పరీక్ష శిబిరంలో పరీక్షలు చేయించుకోవడం ద్వారా ప్రజలు తమ యొక్క బ్లడ్ గ్రూప్ తెలుసుకోవడం సులభతరం అవుతుందన్నారు. దీని ద్వారా అత్యవసర సందర్భాల్లో రక్తదానం చేసేందుకు సులభంగా ఉంటుందని, అత్యవసర సమయంలో ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని కావున ప్రజలు, కార్మికులు పెద్ద ఎత్తున ఈ ఉచిత రక్త పరీక్ష శిబిరం ని ఉపయోగించుకొని తమ యొక్క బ్లడ్ గ్రూపు వివరాలను తెలుసుకోవాలని కోరారు. ముఖ్యంగా యువత రక్తదానం కార్యక్రమం ఆదర్శంగా తీసుకొని ఆపద కాలంలో రక్తదానం చేసి జీవితాలను నిలబెట్టాలని కలెక్టర్ కోరారు. ఈ రక్త పరీక్ష తేదీ కేంద్రంలో తాను కూడా రక్తపరీక్ష చేయించుకున్నానని అత్యవసర సమయంలో రక్తదానం చేయడానికి సిద్ధంగా ఉన్నానని కలెక్టర్ తెలిపారు. ఈ ఉచిత రక్త పరీక్ష శిబిరం ద్వారా తమ బ్లడ్ గ్రూపు ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, ఇలా తెలుసుకోవడం ద్వారా ఎదుటి వ్యక్తికి సహాయం చేయడమే కాకుండా తన యొక్క బ్లడ్ గ్రూప్ పై అవగాహన ఉండటం స్వీయ సంరక్షణకు కూడా ఉపయోగపడు తుందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు తమ యొక్క బ్లడ్ గ్రూప్ సంబంధిత వివరాలను తప్పనిసరిగా తెలుసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో వెంకటరమణ,మనోహర్, వెంకట పుల్లయ్య, డీఎస్పీ రెహమాన్, ట్రాఫిక్ ఎస్ఐ నరేష్, ఆటో డ్రైవర్లు మరియు కార్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు

# డిసిఆర్బి ఎస్సై గడ్డం ప్రవీణ్ కుమార్‌కు ప్రశంసాపత్రం




**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూలై 15**
భద్రాద్రి జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జరిగిన నెలవారీ క్రైమ్ సమీక్షా సమావేశంలో భాగంగా కోర్ట్ ఫంక్షనల్ వర్టికల్ నందు అత్యుత్తమ ప్రతిభ కనపరిచి వివిధ కేసులలో నిందితులకు శిక్షలు పడే విదంగా కృషి చేస్తు డిసిఆర్బి నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో పర్యవేక్షణ విధులు చేస్తున్న ఎస్సై గడ్డం ప్రవీణ్ కుమార్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపిఎస్ ప్రశంస పత్రం అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, డిసిఆర్బి డిఎస్పీ ఎన్ మల్లయ్య స్వామి, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ ఎం శ్రీనివాస్, డిసిఆర్బి సిబ్బంది ఎస్సై ప్రవీణ్ కుమార్ కు అభినందనలు తెలిపారు.

# భద్రాచలం ఏజెన్సీలో అధిక ఫీజులు నియంత్రించాలి

**- విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి - జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలు 50% ఫీజులు రాయితీ ఇవ్వాలి**

**- మానవహక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో విద్యాశాఖ అధికారికి వినతి పత్రం**

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం జులై 15**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు కార్పొరేట్ స్థాయి ఫీజులను అధికంగా వసూలు చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని జాతీయ వినియోగ దారులు మరియు మానవ హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చెట్టి జస్వంత్ భద్రాచలం విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా చెట్టి జస్వంత్ మాట్లాడుతూ భద్రాచలంలో కార్పొరేట్ స్కూల్ పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, విద్య చట్టాలను కాలగర్భంలో కనిపిస్తు న్నారని అన్నారు, అంతేకాకుండా భద్రాచలంలో విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆ చట్టం ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో 25% ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలలు ఉచిత విద్యను అందించాలని డిమాండ్ చేశారు, మరీ ముఖ్యంగా భద్రాచలం ఏజెన్సీలో నిత్యం సమాజం కోసం శ్రమిస్తూ నాలుగవ స్తంభం లా పనిచేసే జర్నలిస్టుల పిల్లలకు జిల్లా విద్యాశాఖ అధికారి ఇచ్చిన ఆదిదేశాలనుసారం ప్రైవేట్ పాఠశాలలు ఫీజులలో 50% రాయతీ కల్పించాలని, జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలు ఇచ్చినా కూడా చాలామంది ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు పట్టించుకునే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో జాతీయ వినియోగ దారులు మరియు మానవ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పోరాటాలు తప్పవని ఈ సందర్భంగా తెలియజేశారు

# గిరిజన ప్రజలకు ఆధార్ కార్డులివ్వండి

**గ్రామాలలో ప్రత్యేక ఆధార్ క్యాంపులను ఏర్పాటు చేయాలి - సామాజిక కార్యకర్త, న్యాయవా ది కర్నె రవి**

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు జూలై 15**

మణుగూరు,అందరికీ ఆధార్ ఓ వరమని, ఆధార్ కార్డ్ తో అన్ని ప్రభుత్వ అందుకోవచ్చుని, కానీ మండలంలోని మారుమూ ల గిరిజనులకు మాత్రం అది ఇంకా ఓ శాపంగా మారిందని,సామాజిక కార్యకర్త, న్యాయ వాది కర్నె రవి అన్నారు.ఆధార్ కార్డులు లేని గిరిజనులకు ఆధా ర్ కార్డులు మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలని, జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలని కోరుతూ మంగళవారం ఆయన తహసిల్దార్ అద్దంకి నరేష్ నరేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భం గా రవి మాట్లాడుతూ.. మండలం లో మారుమూల ఆది వాసి గ్రా మాలైన ఖమ్మం తోగు, బుగ్గ, బు డుగుల, పెద్దిపల్లి, ఇప్ప ల గుంపు గ్రామాలకు చెందిన గుత్తి కోయ ప్రజల పిల్లలకు, ఆధార్ కార్డులు, బర్త్ సర్టిఫికెట్లు, లేకపోవడంతో చదువుకు, ఇతర ప్రభుత్వ పథకాలకు ఇప్పటి వరకు దూరంగా ఉన్నారని తెలి పారు. ఓవైపు ఆయా గ్రామాల్లో అధికంగా నిరక్షరాస్యులు ఉన్నా రని, దీంతో వారు ఎలా దరఖాస్తు చేసుకోవాలో తెలియక నేటి వరకు ఆధార్ కార్డులను ప్రజలు పొందలేదన్నారు. ప్రభుత్వ సంక్షే మపథకాలు పొందాలంటే తప్ప నిసరిగా



ఆధార్ కార్డు అవసర మని, మొదటిగా జనన ధ్రువీ కరణ పత్రం అవసరమని, ధ్రువీ కరణ పత్రం లేకపోవడం తో వారికీ ఇప్పటివరకు ఆధార్ కా ర్డులు మంజూరు కాలేదన్నా రు.విద్యార్థులను స్కూల్లో వేయాలంటే ఆధార్ తప్పనిసరి, రేషన్ కార్డ్ కావాలంటే ఆధార్ ఉండాలి, అనుకోని ప్రమాదం జరిగితే ఆరోగ్యశ్రీ కింద చికిత్సకి కూడా ఆధారే కీలకం. కానీ ఆధా ర్ గురించి, పథకాల గురించి సరైన అవగాహన లేక గిరిజ నులు వీటన్నిటికీ దూరమై పోయారని, పేర్కొన్నారు. ఈ విష యంపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టి, ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రా లలో బర్త్ సర్టిఫికెట్ తో సంబంధం లేకుండా, కుటుంబ వివరాలను నమోదు చేసుకొని మండల స్థాయి అధికారులు సమన్వయంతో వందశాతం గిరిజనులకు ఆధార్ కార్డులను అందించేందుకు చర్యలు తీసు కోవాలని కోరారు.

# ఇల్లందులో ఆగనిమట్టి దందా



**తొలి సమయం, ఇల్లందు జూలై, 15.**

ఇల్లందు మండలం పాతపూస పల్లి గ్రామం నుండి ఇల్లందు పట్టణ 21, 24 పరిసర ప్రాంతాలకు రెవెన్యూ,ఇరిగేషన్ పర్మిషన్లు లేకుండా షెడ్యూల్ ప్రాంతాల నుండి మట్టి తోలకాలు పట్టపగలే నిర్వహిస్తున్న ఎవరు అడగే పరిస్థితి లేకుండా ఉందని స్థానికులు తెలిపారు.ఇప్పుడు పట్టపగలే జెసిబి లతో మట్టిని తోడేస్తూ ట్రాక్టర్ల ద్వారా తరలిస్తూ.అధికార పార్టీ అండదండలు మెండుగా ఉండటంతో అంతా మా ఇష్టం అన్న రీతిగా మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్లకు మట్టి తోలుతున్నాం అంటూ పొంతన లేని సమాధానం చెబుతుండటం గమనార్హం. తీరా ఆరా తీస్తే ఒక్కొక్క టిప్పు కొచ్చేసి 450 రూ,,నుండి 500 రూ,,వరకు తీసుకుంటున్నారని స్థానికులు పేర్కొన్నారు. ఓవైపు రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇల్లు అందించి ప్రజలకు దగ్గరవుతుంటే మరోవైపు అధికార పార్టీ నేతల అండతోనే మట్టి దందాలు నిర్వహిస్తూ లక్షల కొల్లగొడుతున్న అడిగే నాధుడే లేడంటున్నారు. అధికార పార్టీలోనే కొందరు నేతలు మట్టి దందాలకు పూనుకోవడంతో ప్రజలకు పార్టీపై ఉన్న నమ్మకం కోల్పోయి ప్రజలు కు దూరం అయ్యే పరిస్థితి ఉందంటూ బహిరంగంగానే చర్చించుకుం టున్నారు. స్థానికులు ఎవరైనా అక్రమ మట్టి దందాపై రెవిన్యూ అధికారులకు సమాచారం అందించిన చర్యలు చేపట్టలేని పరిస్థితి నెలకొంది.ఒకవేళ రెవెన్యూ అధికారులు మట్టి తరలించే ప్రదేశానికి వెళ్లిన తూతూ మంత్రంగా అప్పటికప్పుడు ఆపడం తప్ప ఇప్పటివరకు ఇల్లందులో మట్టి దందా నిర్వహిస్తున్న వారిపై చర్యలు చేపట్టడం గాని. అట్టి వాహనాలను సీజ్ చేసి ఫైన్ కట్టించిన దాఖలాలు లేవంటున్నారు .ఇప్పటికైనా ఇందిరమ్మ ఇళ్ల పేరును అడ్డుపెట్టుకొని మట్టి దందా నిర్వహిస్తున్న వారిపై జిల్లా అధికారులు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. అక్రమ మట్టి దందాపై ఇల్లందు తాసిల్దార్ ఆర్ ఐ ని వివరణ అడగగాపాతపూస పల్లి నుండి 21,24 ఏరియాలకు ఇందిరమ్మ ఇళ్లకు మట్టి తోలేందుకు ఇల్లందు తహసిల్దార్ కార్యాలయం నుండి ఎలాంటి పర్మిషన్ ఇవ్వ లేదని తెలిపారు.

# బీసీ ప్రజా ప్రతినిధుల ఫోరం ధర్నా

**తొలి సమయం, ఇల్లందు. జూలై, 15.**

ఇందిరా పార్క్ హైదరాబాద్ లో జరిగిన తెలంగాణబిసి ప్రజా ప్రతినిధుల ఫోరం ధర్నా కార్యక్రమానికి ఇల్లంది నుండి దిండిగాల రాజేందర్ మరియు ఇతర బీసీ నాయకులు హాజరైనారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధిరామయ్య తో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని రాహుల్ గాంధీ సమక్షంలో చేసిన వాగ్దానం అమలు చేయాలని స్థానిక సంస్థల ఎన్నికలన్నింటితో పాటు విద్య ,ఉద్యోగ అవకాశాలలో 42 శాతం రిజర్వేషన్ బీసీలకు వర్తింప జేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ నాయకులు ఈ మహా ధర్నాలో పాల్గొని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలను మోసం చేయడానికి ఆర్డినెన్స్ జారీ చేస్తామని చెప్పడం శోచనీయమని చిత్తశుద్ధితో బీసీలకు రిజర్వేషన్ అమలు చేయాలంటే రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి పార్లమెంట్ ఆమోదంతో క్యాబినెట్ బిల్ బిల్ పాస్




చేస్తే తప్ప దేనికి చట్టబద్ధత ఏర్పడదని అనేక రాష్ట్రాలలో ఇలాంటి ఆర్డినెన్స్ ల ద్వారా ప్రయత్నించి విఫలం ఆయన చరిత్ర కళ్ళ ముందు కనిపిస్తున్న బీసీలను మోసం చేసి మరొకసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందడానికి కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తుందనీ, అందుకే ప్రజా ప్రతినిధుల బీసీ ఫారం ఈ మోసాన్ని రాష్ట్రంలోని బీసీలకు వివరిస్తూ అలాగే కాంగ్రెస్ పార్టీ తన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని వత్తిడి చేస్తూ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇల్లందు బీసీ నాయకులు %వా%.రంగనాథ్ సిల్వేరి సత్యనారాయణ, సామల రవితేజ, ఘాజీ బాబా, గౌస్ మియా, దేరంగుల పోషం, హరిప్రసాద్ యాదవ్, చాంద్ పాషా, వార రమేష్, రవికాంత్, శ్రీను పాసి లు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఎన్నిక

**జిల్లా అధ్యక్షులుగా తొగర సామెల్**

**ప్రధానకార్యదర్శిగా డి. ప్రసాద్**



**తొలి సమయం, ఇల్లందు.జూలై, 15.**

తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ%ఢ% మున్సిపల్ వర్కర్స్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ అధ్యక్షులుగా తొగర సామెల్, ప్రధాన కార్యదర్శిగా డి.ప్రసాద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి తెలిపారు. మంగళవారం ఇల్లెందు ఐఎఫ్టియు కార్యాలయంలో జరిగిన యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎన్నికైన నూతన కమిటీని ఆయన ప్రకటించారు. జిల్లా ఉపాధ్యక్షులుగా రామళ్ల మోహన్ రావు,ఎలక రాధాకృష్ణ,సహాయ కార్యదర్శులుగా రామిశెట్టి నరసింహారావు,చింత నరసయ్య,కోశాధికారిగా బిచ్చు లతోపాటు మరో 10 మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని అన్నారు. ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసి,కనీస వేతనం నెలకు 26వేల రూపాయలు ఇవ్వాలని,మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని,పెండింగ్ వేతనాలను చెల్లించాలని,8గంటల పనిని అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఐఎఫ్టియు నిరంతరం పోరాడుతుందని అన్నారు.జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.మోహన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు నరాటి వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు తాండ్ర కిరణ్,భూక్య తిరుపతి,కుంజ శ్రీకాంత్, బొల్లి వీరభద్రం,ఊకే పృధ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మెగాస్టార్‌కే షాకిచ్చిన జీహెచ్ఎంసీ.. హైకోర్టుకు వివాదం!



**తొలి సమయం హైదరాబాద్ డెస్క్ జూలై 15**

మెగాస్టార్ చిరంజీవి అంటే.. సమాజంలో మంచి పేరు, పలుకుబడి ఉందనడంలో సందేహం లేదు. పైగా వినమ్రుడు, వివాదరహితుడు కూడా. దీంతో ఆయన ఏం చెప్పినా.. ఏం చేయాలని అనుకున్నా..పనులు క్షణాల్లో జరిగిపోతూ ఉంటాయని అందరూ అనుకుంటారు. కానీ, చిత్రంగా.. గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు మాత్రం మెగాస్టార్‌కే షాకిచ్చారు. 'అయితే ఏంటి?' అన్నట్టుగానే వ్యవహరించారు. దీంతో చిరు.. హైకోర్టు వరకు వెళ్లి.. అధికారులను కదిలించారు .హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో చిరంజీవికి సొంత నివాసం ఉన్న విషయం తెలిసిందే. ఉమ్మడి రాష్ట్రం లో 2000 సంవత్సరంలో సీఎంగా ఉన్న చంద్రబాబును కలిసి.. ఇంటికి సంబంధించిన అనుమతులు తెచ్చుకున్నారు. జీం2 ఇల్లు కట్టుకున్నారు. అయితే.. దీనిని రెనోవేషన్ చేసుకోవాలని నిర్ణయించారు. దాదాపు పదిహేను సంవత్సరాలు అయిన నేపథ్యంలో రిటైనింగ్ వాల్‌తో పాటు.. మరికొన్ని నిర్మాణాలను కూడా చేపట్టాలని భావించారు.అయితే.. ఎక్కడ ఏం చేసినా.. ఇప్పుడు హైడ్రా దూకుడుగా ఉన్న నేపథ్యంలో అనుమతులు తీసుకునేందుకు చిరంజీవి గత నెల 5న జీహెచ్ ఎంసీకి .. సదరు మార్పులకు సంబంధించి వివరిస్తూ.. అనుమతులు కోరారు. ఈ మేరకు ఆయన దరఖాస్తు చేసుకుని.. దాదాపు నెల రోజులు గడిచిపోయాయి. కానీ, అనుమతులు మాత్రం రాలేదు. దీంతో అధికారులకు ఫోన్లు చేసినా స్పందించలేదట. ఇక, విధిలేని పరిస్థితిలో మెగాస్టార్.. హైకోర్టును ఆశ్రయించారు.ఇలా.. తన ఇంటిని రెనోవేషన్ చేసుకోవాలని భావించానని.. అయినా.. అధికారులు తనకు అనుమతులు ఇవ్వడం లేదని.. కోర్టుకు వివరించారు. ఈ నేపథ్యంలో జోక్యం చేసుకుని.. చట్ట ప్రకారం అనుమతులు ఇప్పించాలని అభ్యర్థించారు. దీనిని తాజాగా మంగళవారం విచారించిన కోర్టు.. జీహెచ్ఎంసీ అధికారులపై ఒకింత ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. అనుమతులు ఇచ్చేందుకు ఎంత గడువు కావాలని ప్రశ్నించింది. అక్రమ నిర్మాణాలకు అధికారులు ఒత్తాసు పలుకుతున్నారన్న ఫిర్యాదులు వస్తున్నాయని.. సక్రమ నిర్మాణాలకు మాత్రం అనుమతులు ఇవ్వలేరా? అని నిలదీసింది. సాధ్యమైనంత త్వరగా.. చిరంజీవి ఇంటి రెనోవేషన్ పనులకు అనుమతులు ఇవ్వాలని ఆదేశించింది.

## కోదండరామిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే సంజీవరావు, రాజనాల శ్రీహరి

తొలి సమయం వరంగల్ జూలై 15



తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ మరియు రైతు సంక్షేమ శాఖ చైర్మన్ కోదండరామిరెడ్డిని ఈరోజు హైదరాబాద్‌లో మాజీ శాసనసభ్యులు సంజీవరావు, గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారందరూ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సన్నిహితంగా ముచ్చటించారు. ముఖ్యంగా రాజకీయాలపై, వ్యవసాయ రంగంపై జరిగిన చర్చలో రాష్ట్రాభివృద్ధిలో రైతుల పాత్రపై కీలక అంశాలు ప్రస్తావనకు వచ్చాయి.ఈ సమావేశంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక ప్రసాద్ గారు మరియు పలువురు నేతలు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువు, క్రీడలు, ఆసక్తి ఉన్న రంగాల్లో రాణించే విధంగా తీర్చిదిద్దాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**కమలాపూర్ మండల కేంద్రంలోని ఎంజెపి పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్**



తొలి సమయం వరంగల్ జూలై 15

హనుమకొండ విద్యార్థులను చదువుతోపాటు క్రీడలు,ఆసక్తి ఉన్న ఇతర రంగాల్లో రాణించే విధంగా తీర్చిదిద్దాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కమలాపూర్ లోని మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్శనలో భాగంగా పాఠశాలలోని పలు తరగతుల విద్యార్థులతో జిల్లా కలెక్టర్ సంభాషించారు. విద్యార్థుల అభ్యసన విధానం, పాఠశాల విద్యావిషయాల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. యూనిఫామ్, బెల్టులు, టైలు, బ్యాగులు అందరికీ అందాయా అని విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో పాల్గొంటున్నారా అని విద్యార్థులను కలెక్టర్ అడిగారు. ఐదో తరగతిలో చేరిన విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల వాతావరణం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. భోజనం, ఆహార పదార్థాలు బాగుంటున్నాయా అని, పాఠశాల టైం టేబుల్ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వసతి గృహ సదుపాయాలు, బోధనా విధానాల గురించి కూడా వివరంగా తెలుసుకున్నారు. సంగీతానికి సంబంధించి పాఠశాలలో ఉన్న ఇన్స్ట్రుమెంట్స్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటున్న తీరును కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.డైనింగ్ హాల్, ఆర్.ఓ ప్లాంట్, పాఠశాల పరిసరాల్లోని పరిశుభ్రతను పరిశీలించారు. కూరగాయలు ఎన్ని రోజులకు ఒకసారి తీసుకువస్తారని, రైస్ ఇండెంట్ ఎలా చేస్తున్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న మెనూ ను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు అందుబాటులో ఉన్న సైన్స్ ల్యాబ్ ను పరిశీలించి ల్యాబ్ లోని పరికరాలను గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం, ఆహార పదార్థాలను అందించాలన్నారు. పాఠశాలలో ఎల్లప్పుడూ పరిశుభ్రతను పాటించాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో పరిశుభ్రత, విద్యార్థుల అభ్యసన ప్రగతి, విద్యార్థుల ఆసక్తి అభిరుచిని గురించి కలెక్టర్ ప్రశంసించారు.పాఠశాలను సందర్శించిన సందర్భంగా ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ మొక్కను నాటి నీళ్ళు పోశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, ఎంజెపి వరంగల్ ఆర్సీవో రాజ్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ తాడూరి రవీందర్, స్థానిక తహసీల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో బాబు, పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు బీసీల మహాధర్నాలో ఉత్తేజిత ప్రసంగం

**- కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం తమకిచ్చిన హామీ మేరకు 42% రిజర్వేషన్స్**

**- అమలు చేయాల్సిందేనని ప్రభుత్వాన్ని బీసీలు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు**

**- బీసీ ప్రజా ప్రతినిధుల ఫోరం (బీసీపీఎఫ్) ఆధ్వర్యాన ఇందిరాపార్క్ వద్ద మంగళవారం "ఛలో హైదరాబాద్"పేరిట మహాధర్నా**



తొలి సమయం హైదరాబాద్ డెస్క్ జూలై 15

రాష్ట్రం నలుమూలల నుంచి వేలాదిగా తరలివచ్చిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, జాతీయ బీసీ కమిషన్ మాజీ ఛైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య,మాజీ మంత్రులు గంగుల కమలాకర్,జోగు రామన్న,వీ.శ్రీనివాస్ గౌడ్,తలసాని శ్రీనివాస్ యాదవ్, శాసనమండలి మాజీ ఛైర్మన్ స్వామిగౌడ్,ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ బడుగుల లింగయ్య యాదవ్,మాజీ ఎమ్మెల్యేలు నన్నపనేని నరేందర్,కోరుకంటి చందర్,జాజాల సురేందర్, జైపాల్ యాదవ్,ఐఎఎస్ రిటైర్డ్ అధికారి చిరంజీవులు తదితర ప్రముఖులు ప్రసంగించారుఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూమన తెలంగాణ ప్రజల ఐకమత్యాన్ని దేశానికి మరోసారి చాటి చెప్పే సమయమిది బీసీలం ఆనాదిగా అన్ని రంగాలలో తీవ్ర అన్యాయానికి గురవుతున్నాం దేశ జనాభాలో అత్యధిక సంఖ్యలో ఉన్న మనం న్యాయమైన హక్కుల సాధనకు గర్జించే,పోరాడే,పాలకులపై తిరుగుబాటు చేసే సరైన సందర్భమిదిస్వాతంత్ర్యం సిద్ధించి 80 ఏండ్లు సమీపిస్తున్నా కూడా కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేకపోవడ,చట్టసభల్లో సరైన ప్రాతినిధ్యం లభించకపోవడం బాధాకరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బీసీ అయినప్పటికీ ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేకపోవడం విచారకరం కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీని నిలుపుకోవాలి అలవికాని హామీలిచ్చి, మాయమాటలు చెప్పి మన ఓట్లతో ఆ పార్టీ అధికారంలోకి వచ్చింది ప్రజలకిచ్చిన హామీలను పాలకులు నెరవేర్చలేక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు 42% రిజర్వేషన్స్ ఇస్తామని హామీ నివ్వడమే కాదు ఇచ్చిన హామీని నిలుపు కోవడం అనేది న్యాయం,ధర్మం అందుకోసం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శనంలో బీఆర్ఎస్ అన్ని వర్గాల ప్రజలను కలుపుకుంటూ పోరాడుతూనే ఉంటుంది ?? కేసీఆర్ మొదటి నుంచి కూడా చట్టసభలలో లు,మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తూనే ఉన్నారు ఈ మేరకు అసెంబ్లీలో తీర్మానాలు చేయడం కూడా జరిగింది కేసీఆర్ బీసీలు,బహుజనుల పక్షపాతి కేసీఆర్ పాలనలో బీసీలకు సముచిత గౌరవం దక్కింది కాంగ్రెస్ పాలనలో బీసీలు అన్ని రంగాలలో అన్యాయానికి గురవుతున్నారు మంత్రివర్గంలో 3గురు మాత్రమే బీసీలు ఉన్నారు, వారికి అప్రధానమైన శాఖలు ఇచ్చారు కులగణన తప్పుల తడకగా ఉందని గొంతెత్తి నిరసన వ్యక్తం చేసినా పాలకులు పట్టించుకోలేదు కేంద్ర ప్రభుత్వం జరిపించే జనగణన,కులగణన తర్వాత చట్టసభల్లో మహిళలతో పాటు ఓబీసీలకు రిజర్వేషన్లు అమలు చేయక తప్పదు కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్న ఆర్డినెన్సు వల్ల ఒరిగేదేమీ లేదు రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తీర్మానించి పంపిన బిల్లు ఇప్పటికే రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉంది ఇప్పుడు తిరిగి ఆర్డినెన్స్ అనడం అర్థం లేనిది రిజర్వేషన్లకు పార్లమెంట్ ద్వారా చట్టబద్ధత కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలి ఇందుకోసం అఖిల పక్షాన్ని ప్రధాని నరేంద్ర మోడీ,రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వద్దకు తీసుకు పోవాలి ?? బీసీ బిల్లు గురించి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అధిష్టానం,కేంద్ర ప్రభుత్వంపై మరింత వత్తిడి పెంచాలి బిల్లు పార్లమెంటులో ప్రవేశపెడితే కేసీఆర్ మార్గదర్శనంలో బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతునిస్తుంది సందర్భంగా రవిచంద్ర, మధుసూదనాచారి, శ్రీనివాస్ గౌడ్ లను బీసీ ప్రముఖులు గజమాలతో సత్కరించారు కార్యక్రమంలో జై బీసీ జై జై బీసీ, పోరాడుదాం పోరాడుదాం మన న్యాయమైన హక్కుల సాధనకు పోరాడుదాం అనే నినాదాలు హోరెత్తాయి

## బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయడమే నిజమైన సామాజిక న్యాయం నన్నపునేని నరేందర్



తొలి సమయం వరంగల్ జూలై 15

ఈరోజు హైదరాబాద్ ఇందిరా పార్క్ ప్రాంగణంలో రాష్ట్ర స్థాయి బీసీ ప్రజాప్రతినిధుల మహాసభ లో పాల్గొన్న వరంగల్ తూర్పు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ ఈ సందర్భంగా నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ "బీసీలు ఈ దేశ నిర్మాణంలో కీలక భూమిక పోషిస్తుంటే, రాజకీయ ప్రతినిధ్య విషయంలో మాత్రం వారిని ఎప్పటికప్పుడు దూరంగా ఉంచడం అన్యాయమే కాదు అప్రజాస్వామికం కూడా స్వాతంత్రం వచ్చిన 75 సంవత్సరాల భారతదేశ చరిత్రలో 50 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ పాలిస్తే మిగతా పార్టీలు 20 సంవత్సరాలు పాలించిన కూడా బీసీలకు తగిన ప్రాధాన్యత దక్కలేదు . ఇటువంటి పరిస్థితుల్లోనే కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలి. ఇది బీసీ వర్గాలకు దక్కవలసిన చారిత్రక హక్కు.' 'తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన .బీసీ కులాలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఎన్నో పథకాలను అమలు చేశారని అన్నారు. యాదవులు, గొల్లకురుమలకు ఒక్కొక్కరికి 21 గొర్రె పిల్లలు ఇచ్చి, వారి ఆర్థిక పరిపుష్టికి కేసీఆర్ చేసిన కృషిని ఈ సందర్భంగా నన్నపునేని గుర్తు చేశారు. అలాగే ముదిరాజులు, బెస్త కులాల వారి జీవనోపాధి కోసం కోట్లాది చేపపిల్లలను చెరువులు, జలశయాలలో పెంచి, మత్స్య సంపదను సృష్టించి, మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు. రజకులకు దోభీఘాట్లు, ఆధునిక వాషింగ్ యంత్రాలు , నాయ్బ్రాహ్మణులకు 200 యూనిట్ల ఉచిత కరెంట్‌తో పాటు స్వయం ఉపాధి కోసం లోన్లు అందించి వారి బతుకులకు కేసీఆర్ భరోసాగా నిలిచారనిఅన్నారు. అలాగే చేనేత వృత్తిపై ఆధారపడిన పద్మశాలీలకు పెన్షన్లతో పాటు,చేనేత కళాకారులకు 365 రోజులు ఉపాధి కల్పించి ఉరిసిల్లగా పేరుగాంచిన సిరిసిల్లను,మళ్లీ సిరులసిల్లగా మార్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే అన్నారు.మాజీ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా వరంగల్‌లో మెగా టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు నేత పరిశ్రమకు పూర్వవైభవం తీసుకువచ్చామని నన్నపునేని తెలిపారు. బీసీలు తమ కాళ్ల మీద తాము నిలబడేలా ఆర్థిక సహకారం అందించేందుకు బీసీ బంధు పథకం ద్వారా లక్ష రూపాయలు అందించిన ఘనత కూడా గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే అని అన్నారు.గత పదేళ్ల పరిపాలనలో బీసీలకు స్వర్ణయుగం అని మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కుల వృత్తులు ధ్వంసమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు., కాళేశ్వరంను పడావు పెట్టడం వల్ల ఒక్క రైతులే కాదు కాళేశ్వరం పరివాహక ప్రాంతంలోని చేపల వృత్తిపై ఆధారపడిన మత్స్యకారుల జీవితాలు మళ్లీ రోడ్డున పడ్డాయని ఈ దేశంలో బీసీలే వృద్ధి చక్రాన్ని తిప్పే శక్తిగా ఉన్నారు.కానీ వారికి రాజకీయాల్లో, పాలన వ్యవస్థలో సరైన ప్రాతినిధ్యం లేకపోవడం ఆవిష్కృతంగా వివక్షను చూపుతున్నట్లే.ప్రభుత్వాలు మారినా బీసీల పరిస్థితి మారడం లేదు. ఇప్పుడు అయితే సామాజిక న్యాయానికి గళం కలుపుతున్న ప్రతి ఒక్కరూ ఈ డిక్లరేషన్ అమలు కోసం ఏకతాటిపై రావాలి."అని పిలుపునిచ్చారుబీసీ ఉద్యమానికి మద్దతుగాఈ సభలో రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో మాజీ మంత్రులు బీసీ ప్రజాప్రతినిధులు, నాయకులు, సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. సభ ముగింపు సమయంలో "బీసీ హక్కుల కోసం నిరంతర పోరాటం కొనసాగిస్తాం" అనే తీర్మానం ఆమోదించబడింది. బీసీ రిజర్వేషన్లు అమలు చేసేవరకు ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని తెలియజేశారు.

## ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలను అందించాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**కమలాపూర్ లోని సిహెచ్ సి, పీహెచ్సీలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

తొలి సమయం వరంగల్ జూలై 15

హనుమకొండ కమలాపూర్ లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి, ఐపి, లేబరేటరీ, ఫార్మసీ, ఎక్స్ రే యూనిట్, పేషంట్లకు అందించే ఆహారం కలెక్టర్ పరిశీలించారు.ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు.ఆరోగ్య కేంద్రాలలోని ఆయా విభాగాలను సందర్శించి వాటి వివరాలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోర్టబుల్ ఎక్స్ రే మిషన్ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అందుకు కావలసినటువంటి ఫిలిమ్స్,రి ఏజెంట్స్ గురించి ఇండెంట్ చేయాలన్నారు. కమలాపూర్ ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న ప్రసూతి సేవల వివరాలను తెలుసుకొని గర్భిణీల చెక్ అప్, స్కాన్స్ సంఖ్య పెంచాలని అలాగే మండల పరిధిలోని ఆశా కార్యకర్తలు,ఏఎన్ఎంలు సాధారణ ప్రసవాలు అక్కడే జరిగేలా ప్రోత్సహించాలన్నారు. ఆశాలు, ఏఎన్ఎం లతో ప్రత్యేకంగా ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ఓకు సూచించారు. ఆరోగ్య కేంద్రానికి కావలసినటువంటి మందులు సెంట్రల్ డ్రగ్స్ స్టోర్ నుండి ఏ విధంగా అందుతున్నాయి,ఎలా రికార్డులు మెయింటైన్ చేస్తున్నారు స్టాక్ రిజిస్టర్ను పరిశీలించారు. వార్డులో అడ్మిట్ అయి ఉన్నటువంటి పేషెంట్స్ ను పలకరించి వారికి సేవలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. వార్డులో ఇద్దరు డయేరియాతో అడ్మిట్ అయిన పేషెంట్స్ ఉండడంతో వారికి అందుతున్న తాగునీటిని పరిశీలించాలని ఎంపీడీవోని ఆదేశించారు.కమలాపూర్ లో ఏఏ రకముల టెస్టులు చేయడం జరుగుతున్నది అలాగే తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ కి ఏఏ పరీక్షల నిమిత్తం శాంపుల్స్ పంపిస్తున్నారనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న శానిటేషన్ సిబ్బంది వివరాలను తెలుసుకొని ఆస్పత్రిని ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్ గౌతమ్ చౌహన్, డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, సిహెచ్సి సూపరింటెండెంట్ డాక్టర్ నరేష్ ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగరాజు, హెచ్ ఈ ఓ రవీందర్, పి హెచ్ ఎన్ లీలావతి, టిబి నోడల్ పర్సన్ ప్రభాకర్, ల్యాబ్ టెక్నీషియన్ చంద్రమౌళి నాగరాజు, ఆరోగ్య పర్యవేక్షకురాలు అమృతమ్మ, ఆరోగ్య మిత్ర రవీందర్, హెల్త్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.



TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101

# నూతన కలెక్టరేట్ నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేయండి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



తొలి సమయం వరంగల్ జూలై 15
నూతన సమీకృత కలెక్టరేట్ భవన సముదాయాల నిర్మాణా పనుల్లో వేగం పెంచి గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.మంగళవారం వరంగల్ లోని పాత ఆజంజాహి మీల్స్ గ్రౌండ్లో నిర్మిస్తున్న నూతన కలెక్టరేట్ భవన సముదా యాలను సందర్శించి పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న కలెక్టరేట్ కార్యాల యాల సముదాయాలలో మూడు అంతస్తుల నిర్మాణాలను, కలెక్టర్ క్వార్టర్స్, అడిషనల్ కలెక్టర్ క్వార్టర్స్ మొదటి, రెండవ అంతస్తులలో డిజైన్ ప్రకారం పనులు జరుగుతున్నాయా లేదా అని పరిశీలించారు స్ట్రక్చరల్ పనులు పూర్తయినందున ఫీనిషింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, అవసరమైన సిబ్బందిని వనరులను వియోగిం చాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.రోడ్లు, కాంపౌండ్ వాల్, పైప్ లైన్ తదితర నిర్మాణ పనులను కూడా ఈ సందర్భంగా కలెక్టర్ పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు.కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జిల్లా రోడ్ల భవన అధికారి రాజేందర్, డి ఈ శ్రీధర్ నిర్మాణ సంస్థ జనరల్ మేనేజర్ సందీప్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# పేదింటి ఆడ బిడ్డల తల్లిదండ్రులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక చేయూత

**రూపాయి ఖర్చు లేకుండా లబ్ధిదారులకు 1లక్షా 116రూపాయలు**

**సంక్షేమ పథకాల అమలులో ఎవరికీ లంచం ఇవ్వొద్దు**

**కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



తొలి సమయం వరంగల్ జూలై 15
చిల్పూర్ మండల కేంద్రంలోని వరలక్ష్మి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండ లంలోని 20మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదా రులకు 20లక్షల 02వేల 320రూపాయల విలువగల చెక్కులను అలాగే 27మంది ముఖ్య మంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 8లక్షల 34వేల రూపాయల విలువగల చెక్కులను మొత్తం 47మంది లబ్ధిదారులకు 28లక్షల 36వేల 320రూపా యల విలువగల చెక్కులను లబ్ధిదా రులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఒక్క చిల్పూర్ మండలంలోనే ఇప్పటివరకు 288మంది లబ్ధిదారులకు సుమారు 2కోట్ల 88లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేసినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం పై 8లక్షల కోట్ల అప్పులు ఉన్నా వాటికీ మిత్తిలు కడుతున్న పేద ప్రజల సంక్షేమాన్ని ఆపకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని తెలిపారు .రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి పేద ప్రజలకు ఉపయోగపడే పథకాలను అమలు చేస్తూ ముందుకు వెళ్తుందని అన్నారు.మహిళకు ఫ్రీ బస్ సౌకర్యం, 200యూనిట్ల ఉచిత విద్యుత్, 500రూపాయల గ్యాస్ సబ్సిడీ, కొత్త రేషన్ కార్డులు వంటి పథకాలను అందిటున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని పేద వర్గాల ఆకలిని గుర్తించి వారికీ కడుపు నిండా అన్నం పెట్టాలనే ఆలోచనతో రేషన్ షాపుల ద్వారా తెల్ల రేషన్ కార్డు దారులకు 13వేల 500కోట్ల రూపాయల ఖర్చుతో 3కోట్ల 10లక్షల మందికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. పేదలందరికి ఇల్లు ఇవ్వాలనే సంకల్పంతో ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే 4లక్షల 50వేల ఇళ్ల నిర్మాణానికి 22వేల 500కోట్లు ఖర్చు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని కొనియాడారు. అందులో భాగంగానే నియోజ కవర్గానికి 3500 ఇల్లు వచ్చాయని, ఈ రోజు ఏ గ్రామానికి వెళ్లిన పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కనిపిస్తున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కచ్చితంగా వస్తాయని హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, ఎవరూ కూడా పథకాల అమలులో ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులతో పాటు కేవలం 9రోజులలోనే 64లక్షల మంది రైతుల ఖాతాలలో 9వేల కోట్ల రూపాయలను రైతు భరోసా పథకం ద్వారా జమ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. 25లక్షల మందిరైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ, సన్నాలకు 500రూపాయల బోనస్ అందిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే సంక్షేమ ప్రభుత్వంగా, పేదవర్గాల ప్రభుత్వంగా పని చేస్తోందని పేర్కొన్నారు.కావున కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. అతి త్వరలోనే చిల్పూర్ మండల కేంద్రంలో ఎస్.బి.ఐ బ్యాంక్ నూతన బ్రాంచ్ ఏర్పాటు కాబోతుందని తెలిపారు. అలాగే మండల కేంద్రంలో తహసీల్దార్, ఎంపీడివో కార్యాలయాలను నిర్మించుకోబు తున్నా మని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ,స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కారుతో భర్తను తొక్కించి హత్య చేసిన భార్య వివాహేతర సంబంధమే కారణం



తొలి సమయం భువనగిరి,జూలై 15
వివాహేతర సంబంధానికి భర్త అడ్డుగా ఉన్నాడన్న కోపంతో ఓ భార్య,తన తమ్ముడు, సన్నిహితులతో కలిసి భర్తను హత్య చేయించిన దారుణ ఘటన యాదాద్రి-భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం కాటేపల్లి గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది.ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన వస్తుపుల స్వామి (38)కు మోత్కూరు మండలం దాచారం గ్రామానికి చెందిన స్వాతితో వివాహమైంది. వారికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. స్వామి భువనగిరిలోని ఓ ట్రాక్టర్ షోరూలో మేనేజర్గా పనిచేస్తున్నాడు. ఆదివారం రాత్రి స్వామి తన స్నేహితుడు వీరబాబుతో కలిసి ద్విచక్రవా హనంపై స్వగ్రా మానికి బయలుదేరాడు. కాటేపల్లి బ్రిడ్జి దాటగానే వేగంగా వచ్చిన కారు బైక్ను బలంగా ఢీకొట్టి 50 మీటర్ల దూరం ఈడ్చుకెళ్లింది. దీంతో స్వామి అక్కడికక్కడే మృతి చెందగా,వీరబాబుకు తీవ్ర గాయాలయ్యాయి .స్థానికులు గమనించి సమా చారం ఇచ్చడంతో పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని గాయపడిన వీరబాబును హైదరాబా దులోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. హత్యపూరిత ప్రమాదంసాధారణ రోడ్డు ప్రమా దంగా అనిపించిన ఈ ఘటనపై స్వామి కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేసి ఫిర్యాదు చేయడంతో అసలు నిజం వెలుగులోకి వచ్చింది. పోలీసులు విచారణలో స్వామి భార్య స్వాతికి తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ కు చెందిన సాయికుమార్ తో వివాహేతర సంబంధం ఉన్నట్లు గుర్తించారు.భర్తను అడ్డుగా భావించిన స్వాతి తన తమ్ముడు మహేష్, ప్రియుడు సాయికుమార్తో కలిసి హత్యకు ప్లాన్ చేశారు. సాయికుమార్ అద్దెకు కారును తీసుకువచ్చి, తన స్నేహితుడితో కలిసి స్వామి ఉన్న ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టాడు. అనంతరం మామిడి తోటలో కారును వదిలి పరారయ్యారు.

**పోలీసుల చర్య :**
స్వామి బాబాయి అయిలయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, ప్రధాన నిందితులు స్వాతి (ఏ1), మహేష్ (ఏ2)లను అరెస్ట్ చేశారు. వాహనం నడిపిన సాయికుమార్ మరియు అతని తోడేళ్ల కోసం గాలింపు కొనసాగుతోంది .మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది.

# పేదలకు రేషన్ కార్డుల పంపిణీపై సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు పసునూరి మనోహర్




తొలి సమయం వరంగల్ జూలై 15
తెలంగాణ రాష్ట్రంలో పేదలకు రేషన్ కార్డుల పంపిణీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి చెందుతుందని,ఆయన పేదల పక్షపాతి నేతగా నిరూపించుకున్నారని ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసునూరి మనోహర్ ప్రశంసలు కురిపించారు.పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం మాట్లాడిన ఆయన, "ప్రజాపాలనలో బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ముఖ్యధ్యేయంగా సీఎం పనిచేస్తున్నారని" పేర్కొన్నారు.పేదలకు ఉచిత బియ్యం, ఉచిత కరెంటు, ఆరోగ్యశ్రీ వంటి పథకాలు కాంగ్రెస్ హయాంలో ప్రవేశపెట్టినవేనని, ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం తెలంగాణలో లేనని, గతంలో ఇళ్ల సమస్యను ఇందిరా గాంధీ, వైయస్ రాజశేఖర్ రెడ్డి వంటి నేతలు పరిష్కరించినట్లు గుర్తుచేశారు.ఇక గత పదేళ్ల పాలనలో కేసీఆర్ దృష్టి బెల్ట్ షాపులపై మాత్రమే ఉండి, పేదల రేషన్ కార్డులపై దృష్టి పెట్టలేదని మండిపడ్డారు.కానీ ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి ఐదు లక్షల రేషన్ కార్డులను పేదలకు మంజూరు చేసి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ?500కే గ్యాస్ సిలిండర్, జీరో బిల్లుతో ఉచిత కరెంటు వంటి పథకాలను తీసుకొచ్చారని తెలిపారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీల వర్గీకరణ వంటి దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న సమస్యలను పరిష్కరించి సీఎం రేవంత్ బడుగు బలహీన వర్గాలకు పెద్దన్నగా నిలిచారని కొనియాడారు."రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పేదలు, బలహీన వర్గాల ప్రజలు సీఎం రేవంత్ రెడ్డికి మద్దతుగా నిలవాలి," అని పసునూరి మనోహర్ కోరారు.

# ప్రభుత్వ, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండేందుకు గ్యాస్ కనెక్షన్ల ఏర్పాటుకు చర్యలు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




తొలి సమయం వరంగల్ 15 జులై
ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండేందుకు గ్యాస్ కనెక్షన్లు ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు,గ్యాస్ ఏజెన్సీ డీలర్లతో కలెక్టర్ సమావేశమై తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కట్టెల పొయ్యితో కాకుండా గ్యాస్ ద్వారా వంట చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా ఉన్న సుమారు 500 ప్రభుత్వ పాఠశాలల్లో గ్యాస్ సిలిండర్ కనెక్షన్ ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అందుకు ఎల్పిజి గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు సహకరించాలని కోరారు. ప్రతి మండలానికి సుమారు 35 నుండి 40 ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నందున ఆయా మండల ఎల్పిజి ఏజెన్సీల నుండి గ్యాస్ సిలిండర్లు సరఫరా చేసేలా చూడాలని ఎల్పిజి ఏజెన్సీ ప్రతినిధులను కోరారు.వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆర్ బి ఎస్ కె ద్వారా జిల్లాలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో, కేజీబివి లలో విద్యార్థులకు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయుటకు సంబంధిత విద్యాసంస్థల సమన్వయంతో ప్రణాళికలు రూపొందించాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులు, ప్రత్యేక అధికారులు మండల విద్యాశాఖ అధికారులు, కెజిబివి స్పెషల్ ఆఫీసర్లు, గ్యాస్ ఏజెన్సీ డీలర్లతో తదితరులు పాల్గొన్నారు

# ఏజెన్సీ హెచ్.ఎం లకు షాక్

## ఏడు గురికి షోకాజ్ నోటీసులు

**- విధుల్లో నిర్లక్ష్యమే కారణం..**

**- జిల్లా విద్యా శాఖ తీవ్ర అసంతృప్తి**

**- మండలంలోని మిగతా పాఠశాలల్లో టెన్షన్ వాతావరణం..!**




తొలిసమయం కొత్తగూడ జులై 15
ఏజెన్సీలోని ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న పలువురు ప్రధానోపాధ్యాయులకు విద్యాశాఖ ఝలక్ ఇచ్చింది. విధుల్లో నిర్లక్ష్యం వహించారన్న ఆరోపణల నేపథ్యంలో కొత్తగూడ మండలానికి చెందిన ఐదుగురు,గంగారం మండలానికి చెందిన ఇద్దరు మొత్తం ఏడుగురు ప్రధానోపాధ్యాయులకు మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) రవీందర్ రెడ్డి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. వారి పనితీరుపై వివరణ ఇవ్వాలంటూ అధికారిక ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం కొత్తగూడ మండల కేంద్రంలో మండల విద్య శాఖ అధికారి గుమ్మడి లక్ష్మినారాయణ ఓ ప్రకటనలో మాట్లాడుతూ... పాఠశాలలలో పేస్ రికగ్నిషన్ సిస్టం (ఎఫ్.ఆర్.ఎస్) ద్వారా విద్యార్థుల హాజరును నమోదు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని గుర్తించారు. ఉదయం 10 గంటల సమీక్షలో స్పష్టమైన ఆదేశాలున్నప్పటికీ, సాయంత్రం 4:30 వరకు ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.పీ.యూ.పీ.ఎస్ గోపాలపురం, మాసంపల్లి,కార్లాయి, దుర్గారం,ఆదిలక్ష్మీపురం, గంగారం మండలంలో బావురుగొండ,తల్లాగుంపుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యంతో వ్యవహరించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా విద్య శాఖ అధికారి అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. విద్యార్థుల హాజరు లెక్కలే భవిష్యత్‌కు ఆధారాలని అన్నారు. వాటిలో అలసత్వం తగదన్నారు. డిజిటల్ పద్ధతుల్లో అంకిత భావంతో వ్యవహరించకపోతే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వెంటనే రాతపూర్వకంగా వివరణ ఇవ్వాలని ఆదేశించి షోకాజ్ నోటీసులు జరిచేశారు.

**మండలంలోని మిగతా పాఠశాలల్లో టెన్షన్ వాతావరణం..!**
ఈ చర్యలతో కొత్తగూడ మండలంలోని మిగతా పాఠశాలల్లో సైతం అప్రమత్తత పెరిగింది. ఎప్పుడైనా తనిఖీలు రావచ్చన్న ఉత్కంఠ నెలకొంది. సి.ఆర్.పి లు డీఈఓ కార్యాలయం నుంచి ఆదేశాలపై ఒక్క నిమిషం ఆలస్యం చేసినా ప్రశ్నించే స్థితి వచ్చిందన్న చర్చ టీచర్లలో జరుగుతోంది.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**మహబూబాబాద్ జిల్లా వైద్య అధికారి డాక్టర్ రవి రాథోడ్**

**ఏజెన్సీ మండలంలో ఆకస్మిక తనిఖీలు**



**తొలిసమయం కొత్తగూడ జూలై 15**
సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ జిల్లా వైద్య అధికారి డాక్టర్ రవి రాథోడ్ అన్నారు.మంగళవారం గంగారం మండలంలోని వివిధ గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రలు సబ్ సెంటర్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది యొక్క రికార్డులను పరిశీలించి తగిన సూచనలు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి రాథోడ్ మాట్లాడుతూ..ఈ వర్షాకాలం సీజన్లో ఏజెన్సీ ప్రాంతాలలో ప్రజలకు సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల పైన అవగాహన కల్పించే కార్యక్రమాలను క్షేత్రస్థాయి సిబ్బంది కల్పించాలని వారికి అవసరమైన సలహాలు సూచనలను ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా ఏజెన్సీ ప్రాంతాలలో నివసించే ప్రజలకు కీటక జనిత వ్యాధుల పైన అవగాహన కల్పించి ఒకవేళ ఎవరికైనా మలేరియా, డెంగ్యూ, పాజిటివ్ నిర్ధారణ అయితే వారికి పూర్తిస్థాయి చికిత్స అందించలని .అంతేకాకుండా అసంక్రమణ వ్యాధుల పైన 30 సంవత్సరములు దాటిన వారందరికీ రక్తపోటు,షుగర్ వ్యాధుల పైన స్క్రీనింగ్ చేసి ఒకవేళ నిర్ధారణ జరిగినట్లయితే వారికి క్రమం తప్పకుండా మందులను అందించాలని ఆయన పేర్కొన్నారు, ఆయుష్మాన్ ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్ ఎల్ హెచ్ పి లు గ్రామాలలో క్యాంపులను ఏర్పాటు చేసి ఆర్టిటి పరీక్షలను నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గంగారం మండల వైద్య అధికారి ప్రత్యూష,కోమట్ల గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సాయినాథ్, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్ ఆరోగ్య విద్యా బోధకులు కేవీ రాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ సూపర్వైజర్ రత్నకుమారి, ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ దీక్షను జయప్రదం చేయండి

**- జులై 25న కలెక్టర్ కార్యాలయం ప్రక్కన ధర్మచౌక్ యందు**

**తొలి సమయం, ఇల్లందు.జూలై, 15.** సేవాలాల్ సేన ఇల్లందు మండల అధ్యక్షులు వాకుడోత్ రమేష్ పవార్ నాయక్ నాయక్ ఈరోజు ఇల్లందు మండల కేంద్రంలో సేవాలాల్ సేన ముఖ్య నాయకుల సమావేశం జరిగింది ఈ సమావేశానికి ఉద్దేశించి సేవాలాల్ సేన ఇల్లందు మండల అధ్యక్షులు వాంకుడోత్ రమేష్ పవార్ నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ అధ్యక్షతన జూలై 25 వ తేదీ శుక్రవారం నాడు ఉదయం 11 గంటలకు రైతు రుణమాఫీ దీక్షను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు అదేవిధంగా రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడిన దాఖలా చరిత్రలో ఎక్కడ లేవు. పాలకులు ఎన్నికల ముందు రైతును రాజును చేస్తాం, ఆదుకుంటాం, అంటూ కల్లబొల్లి మాటలు, మోసం చేసి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కిన తర్వాత రైతులను విస్మరించటం విశ్వాసఘాతకమే అవుతుంది. అని అన్నారు ప్రభుత్వం, మంత్రుల ప్రవర్తన చూస్తుంటే అసలు వారికి రైతులకు ఇచ్చిన హామీలు గుర్తు ఉన్నాయా అనే సందేహం కలుగుతుంది. దేశానికి అన్నం పెట్టే అన్నదాతలు నేడు పుట్టెడు కష్టాల్లో, ఆర్థిక భారంలో, నానా అవస్థలు ఎదుర్కొంటున్నారు. రేవంత్ రెడ్డి సర్కారు ఎన్నికల ముందు రైతులకు అనేక రకాల వరాలు కురిపించింది. రైతు రుణమాఫీ, రైతు భరోసా, పంటలకు గిట్టుబాటు ధర, కళ్ళాలలో ధాన్యం కొనుగోలు, ఆ వెంటనే చెల్లింపులు చేస్తామని భరోసా ఇచ్చారు. కానీ అవి అమలు జరిగాయ అంటే నేతి బీరకాయలో నెయ్యి చందంగా తయారయింది. అంతేకాదు ఎరువుల కొరత ఉండదని, రైతులకు కావలసినన్ని ఎరువులు సకా లంలో పంపిణీ చేస్తామని మాటిచి ్చంది. కానీ ఇవాళ జరుగుతున్నది ఏమిటి?. యూరియా కోసం రైతులు నానా అవస్థలు పడుతు న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతుల యూరియా కష్టాలను చూస్తూనే ఉన్నాం. రైతులకు రుణమాఫీ పూర్తిస్థాయిలో జరగలేదు. అసంపూర్తిగానే మిగిలి ఉంది. రైతులు కళ్ళల్లో ఒత్తులు వేసుకొని ప్రభుత్వం వైపు ఎదురు చూస్తున్నారు. కానీ ప్రభుత్వ పాలకులు ఇవేమీ పట్టకుండా కల్లబొల్లి మాటలతో ఎప్పటికప్పుడు దాటవేస్తూ, కాలాన్ని వెల్లదీస్తున్నారు. రైతుల సమస్యలు మాత్రం అలాగే మిగిలి ఉంటున్నాయి. అప్పుల ఊబిలో రైతులు నానాటికి మునిగి పోతున్నారు. ఈ క్రమంలోనే అప్పులు తీరక, గిట్టుబాటు ధర రాక, ప్రభుత్వం నుంచి అందే రుణమాఫీ గాని, అందక రాష్ట్రంలో రైతులు బలవంతంగా ఆత్మహత్యలకు పాల్పడుతూ, ప్రాణాలు కోల్పోతున్న విషాద సంఘటనలు నిత్యం మనం చూస్తూనే ఉన్నాం. అయినా ప్రభుత్వంలో గాని, మంత్రుల్లో గాని, స్థానిక ప్రజాప్రతినిధులైన ఎమ్మెల్యేలు, ఎంపీల్లో ఎలాంటి చలనం, కదలిక



గాని ఉండటం లేదు. ఇది పాపమో.. శాపమో లేదా విచిత్రమో తెలియదు కానీ, ఖమ్మం జిల్లాలో హేమా హేమీలైన ముగ్గురు మంత్రివర్యులు ఉన్నారు. సమస్యల సుడిగుండంలో కొట్టు మిట్టాడుతున్న రైతులను ఆదుకున్న పాపాన పోలేదు. మొన్నటికి మొన్న గుండాలలో రైతులు యూరియా ఎరువు కోసం సొసైటీ కార్యాలయం ముందు వందల సంఖ్యలో క్యూలు కట్టి పొద్దంతా నిలబడి అవస్థలు పడిన సంగతి తెలిసిందే. అందుకే ప్రభుత్వాన్ని నిలదీస్తూ, రైతులకు ఇచ్చిన హామీలను తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రైతు రుణమాఫీ దీక్షను నిర్వహించడం జరుగుతుంది. అన్నదాతలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, ప్రభుత్వం మెడలు వంచి, మన డిమాండ్లను సాధించుకుందాం. ఈ దీక్షకు ఆయా పార్టీల ప్రజా సంఘాలు, రైతు సంఘాలు, యువజన సంఘాలు, పౌర హక్కుల సంఘాలు. విద్యార్థి యువజన సంఘాలు, మహిళా శక్తి, అన్ని వర్గాల ప్రజలు తమ మద్దతు సంఘీభావాన్ని అందించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

# పల్లెలపై గురిపెడుతున్న అగ్రవర్ణ గద్దలు

**- పట్టణాల్లో వ్యాపారాలతో ఓట్లకు పడగలెత్తిన ఉన్నత కుల వ్యాపార వేత్తలు**

**- స్థానిక ఎన్నికల కోసం గ్రామాల బాట**



**తొలి సమయం దంతాలపల్లి జూలై 15 2025:** ఇన్నాళ్లు గ్రామాల్లో మంచి చెడులు చూసిన వాళ్లను, బక్క చిక్కిన అన్న గారిన వర్గాలను, బీసీలను, బడుగు జాతుల బంధువులను చేసే ఎత్తుగడలు కుయుక్తులు తో బహుజనుల ఐక్యతే అగ్రవర్ణాల ఆధిపత్య నివారణకు మార్గం, పల్లెల్లో పాగా వేసేందుకు ప్రయత్నాలు యువతకు చేరువయ్యే ందుకు భారీగా మందు పార్టీలు, ఓట్ల కోసం కోట్లు కుమ్మరించేం దుకు రెడీ, నిన్న మొన్నటి దాకా పట్టణాల్లో వ్యాపారాలు చేసుకొని, కోట్లకు పడగలెత్తిన అగ్రవర్ణ వ్యాపారవేత్తలు ఇప్పుడు స్థానిక ఎన్నికల కోసం గ్రామాలకు పైనమయ్యారు. తమ పెత్తనం చెలాయించేందుకు భారీ ఎత్తున సిద్ధమవుతున్నారు. యువతను తమ వైపు తిప్పుకునేందుకు, మందు పార్టీలు విందులతో ఆకట్టుకుంటూ ఓట్ల కోసం కోట్లు కుమ్మరించేందుకు రెడీ అయితుంద్రు ,ఇన్నాళ్లు గ్రామాల్లో మంచి చెడులు చూసుకున్న స్థానిక నాయకులను ఓడగొట్టేందుకు కుయుక్తులు పన్నుతూ ,ముఖ్యంగా బక్క చిక్కిన బీసీలను అనుగ దొక్కేందుకు కుట్రలు చేస్తున్నారు. ఏడాది సెప్టెంబర్ 30 లోపు రాష్ట్రంలో స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో.. రాజకీయ పార్టీలు గ్రామీణ ప్రాంతాలపై దృష్టి సారించాయి. ఇదే సమయంలో ఇన్నాళ్లు పట్టణాల్లో ఉండి, కోట్లకు కోట్లు సంపాదించిన అగ్రవర్ణ ధనికుల కన్ను పల్లెలపై పడి, గ్రామాల బాట పెట్టారు.పార్టీల నాయకత్వాన్ని మేనేజ్ చేస్తూ పార్టీల తరపున పోటీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తుండు. అవసరమైతే స్వతంత్ర అభ్యర్థిగా అయినా బరిలోకి దిగేందుకు రెడీ అవుతుంద్రు. గ్రామాలపై పడుతున్న అగ్రవర్ణ గద్దల నీడ ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చలు దారి తీసింది. పట్టణాల్లో భారీగా సంపాదించిన ఈ రాబందులు, స్థానిక ఎన్నికలను తమ పెత్తనానికి సోపానంగా మార్చుకోవాలని చూస్తున్నాయి.ఈ క్రమంలోనే అగ్రవర్ణ ధనికులు పల్లెల్లో ఎన్నికల ఆట షురూ చేశారు. క్రికెట్ కిట్లు, వాలీబాల్, ఇతర పాఠశాల అందిస్తూనే మందు పార్టీల్లో జోరుగా జరిపిస్తున్నారు, ఇట్టి విషయంపై బీసీ వర్గాలు అనగారిన వర్గాలు బహు జాగ్రత్తగా ఉండాలని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మేధావి సూచిస్తున్నాయి.

# కాపు కాచి.. కాల్చి చంపి..

**కాంగ్రెస్ మెదక్ జిల్లా ఎస్సీ సెల్ నేత మారెల్లి అనిల్ దారుణ హత్య**

**సోమవారం రాత్రి మెదక్ జిల్లాలో ఘటన**

**అనిల్‌పైకి తుపాకీతో దుండగుల కాల్పులు**

**అదుపుతప్పి కల్వర్టును ఢీకొన్న కారు**

**తొలుత యాక్సిడెంట్‌గా భావించిన పోలీసులు**

**పోస్టుమార్టం సమయంలో బుల్లెట్ గాయాలు గుర్తించిన వైద్యులు**

**రియల్ ఎస్టేట్ వివాదాలే హత్యకు కారణమనే అనుమానాలు**

**మెదక్/ కొల్చారం, జూలై 15:** కాంగ్రెస్ ఎస్సీ సెల్ మెదక్ జిల్లా కార్యదర్శి మారెల్లి అనిల్ (28) దారుణ హత్యకు గురయ్యారు. సోమవారం హైదరాబాద్ గాంధీభవన్‌లో జరిగిన ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ సమావేశానికి హాజరైన ఆయన.. తిరిగి వస్తుండగా మెదక్ జిల్లా కొల్చారం మండలం వరిగుంతం గ్రామ సమీపంలో దుండగులు కాల్చి చంపారు. అనిల్ నడుపుతున్న కారు కల్వర్టును ఢీకొని ఉండటంతో.. అది రోడ్డు ప్రమాదమని పోలీసులు తొలుత భావించారు. పోస్టుమార్టం కోసం ఆస్పత్రికి తరలించగా.. వైద్యులు మృతదేహం దుస్తులు తొలగిస్తుండగా బుల్లెట్ గాయాలను గుర్తించారు. రియల్ ఎస్టేట్ వివాదాలే ఈ హత్యకు కారణం కావొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బుధవారమే అనిల్ పుట్టినరోజు అని, ఇలా శవమై తిరిగి వస్తాడని ఊహించలేదంటూ మెదక్ ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీ వద్ద ఆయన తల్లి యేసమ్మ కన్నీరు మున్నీరయ్యారు.

**పక్కాగా కాపుకాసి కాల్పులు**

కొల్చారానికి చెందిన మారెల్లి అనిల్ సంగాయిపేటలో పెట్రోల్ బంక్ నడిపించడంతోపాటు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. ఈ క్రమంలో భూములకు సంబంధించి పలువురితో అనిల్‌కు వివాదాలు ఉన్నట్టు స్థానికులు చెబుతున్నారు. ఓ భూవివాదంలో ఏపీలోని రాయలసీమకు చెందిన ఓ వ్యక్తి కారును అనిల్ స్వాధీనం చేసుకున్నారని సమాచారం. అయితే అనిల్ సోమవారం హైదరాబాద్ గాంధీభవన్‌లో జరిగిన ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ సమావేశానికి హాజరయ్యారు. రాత్రి తిరుగు ప్రయాణంలో ఉండగా హత్యకు గురయ్యారు. దుండగులు పక్కాగా రెక్కీ చేసి, పథకం ప్రకారం హత్య చేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. ఘటనా స్థలంలో ఓ కారుతో ఆగంతుకులు వేచి ఉన్నారని సమీపంలోని ఓ రైస్ మిల్లు సీసీ కెమెరా పుటేజీలలో గుర్తించారు. వారు అనిల్ కారును అడ్డగించి, నాలుగు రౌండ్లు కాల్పులు జరిపి ఉంటారని అంచనా వేస్తున్నారు. అనిల్ తప్పించుకునే ఉద్దేశంతో కారును వేగంగా ముందుకు పోనివ్వడంతో ఎదురుగా ఉన్న కల్వర్టును ఢీకొని ఉంటారని చెబుతున్నారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం మెదక్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా.. దేహంలో నాలుగు బుల్లెట్లు ఉన్నట్టు వైద్యులు గుర్తించారు. దీనితో పోలీసులు క్లూస్‌టీం, ఫోరెన్సిక్ నిపుణులతో ఘటనా స్థలాన్ని పరిశీలించి, నాలుగు బుల్లెట్ కాట్రిడ్జ్‌లు స్వాధీనం చేసుకున్నారు.

# నిమిషప్రియ మరణశిక్ష వాయిదా



న్యూఢిల్లీ, జూలై 15: యెమెన్‌లో మరణశిక్షను ఎదుర్కొంటున్న కేరళ నర్సు నిమిషప్రియకు ఊరట లభించింది. మరణ శిక్ష అమలును యెమెన్ ప్రభుత్వం వాయిదా వేసినట్లు భారత విదేశాంగ వర్గాలు మంగళవారం వెల్లడించాయి.వాస్తవానికి నిమిషప్రియకు బుధవారం మరణ దండనను అమలు చేయాల్సి ఉండగా.. చివరిక్షణంలో దీన్ని వాయిదా వేసినట్లు తెలిపాయి. హతుడి కుటుంబ సభ్యులతో పరస్పర ఆమోదయోగ్య పరిష్కారం చేసుకోవడానికి నిమిషప్రియ కుటుంబ సభ్యులకు మరికొంత సమయం ఇవ్వాలంటూ భారత ప్రభుత్వం యెమెన్ అధికారులతో సంప్రదింపులు జరుపుతూనే ఉందని ఆ వర్గాలు పేర్కొన్నాయి. ఆ ప్రయత్నాల వల్లే, స్థానిక అధికారులు నిమిషప్రియ మరణ శిక్షను వాయిదా వేసినట్లు వివరించాయి. దీనిపై ఆమె భర్త టామీ థామస్ హర్షం వ్యక్తం చేశారు. భారత ప్రభుత్వం, ఇతర సంస్థలు చేసిన ప్రయత్నాల వల్లే ఇది సాధ్యమైందని అన్నారు.

# కీచక లెక్చరర్లు

**విద్యార్థినిపై ఇద్దరు అధ్యాపకుల అత్యాచారం**

**ఆ వీడియోలతో వారి స్నేహితుడి బ్లాక్ మెయిలింగ్**

**కర్ణాటకలోని దక్షిణ కన్నడ జిల్లాలో దారుణం**



**బెంగళూరు, జూలై 15:** విద్యార్థినిపై ఇద్దరు లెక్చరర్లు, వారి మిత్రుడు అత్యాచారానికి పాల్పడి బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు. కర్ణాటకలోని దక్షిణ కన్నడ జిల్లా మూడబిదరెలో ఈ దారుణం జరిగింది. బాధితురాలు తల్లిదండ్రుల సాయంతో మహిళా కమిషన్‌ను ఆశ్రయించడంతో నిందితులపై పోలీసులు చర్యలు చేపట్టారు. మూడబిదరెలోని ఓ ప్రతిష్టాత్మక కళాశాల ఫిజిక్స్ లెక్చరర్ నరేంద్ర, బయాలజీ లెక్చరర్ సందీప్‌లతోపాటు వారి మిత్రుడు అనూపను మంగళవారం బెంగళూరు మారతహళ్లి పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఫిజిక్స్ లెక్చరర్ నరేంద్ర బాధిత విద్యార్థినికి నోట్స్ ఇచ్చే విషయంలో సహకరించాడు. ఈ క్రమంలో ఫోన్ ద్వారా ఆమెతో చాటింగ్ చేయడం ప్రారంభించాడు. తర్వాత విద్యార్థినిని మూడబిదరె నుంచి బెంగళూరు మారతహళ్లిలోని తన మిత్రుడు అనూప్ గదికి తీసుకువచ్చి అత్యాచారానికి పాల్పడ్డాడు. కొన్ని రోజుల తర్వాత బయాలజీ లెక్చరర్ సందీప్ కూడా ఆమెపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. ఆమె వ్యతిరేకించడంతో నరేంద్రతో కలసి ఉన్న ఫొటోలు, వీడియోలు తన వద్ద ఉన్నాయని బెదిరించాడు. అతను కూడా బాధితురాలిని అనూప్ గదికి తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. కొన్ని రోజుల తర్వాత అనూప్ కూడా.. నరేంద్ర, సందీపలతో తన గదిలోకి వచ్చినప్పుడు రికార్డయిన సీసీటీవీ ఫుటేజీని బయటపెడతానంటూ బాధితురాలిని బెదిరించి అనూప్ కూడా ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ముగ్గురి నుంచి వేధింపులు తీవ్రం కావడంతో బాధితురాలు విషయాన్ని తల్లిదండ్రులకు తెలిపి మహిళా కమిషన్‌ను ఆశ్రయించారు. కమిషన్ సూచన మేరకు మారతహళ్లి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు.